

# పోడు పట్టాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి

### కలెక్టర్ విపి గౌతమ్, ఎంఎల్ఏ సండ్ర

### సత్తుపల్లిలో 1196 మంది రైతులకు 1649 పట్టాలు పంపిణీ



**సత్తుపల్లి, జూలై 4(మనం న్యూస్):** పట్టాలు పొందిన పోడు భూములకు పట్టా భూముల రైతులకు మాదిరి అన్ని ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని శ్రీలక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి సత్తుపల్లి మండలంలోని 11 గ్రామాల 1196 మంది పోడు రైతులకు సంబంధించి 1649 ఎకరాల పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అర్హులైన 6589 మంది గిరిజనులకు 13139.05 ఎకరాల పోడు భూమికి సంబంధించి పట్టాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. గతంలో 6 వేల పై చిలుకు పోడు పాస్ బుక్ లుంటే, ఈ అర్హులై ఉండి, ఎవరైతే భూమి దున్నుతున్నారో వారికి మంజూరు చేశామన్నారు. భూమి కీలకమైన ఆస్తి అని ఆయన అన్నారు. జల్ జంగల్ జమీన్ అని కొమురం భీం అన్నారో, అడవులను రక్షించుకుంటూ, వాటి ద్వారా బ్రతుకుదేరువు పొందాలన్నారు. ప్రభుత్వం ఎన్నో చట్టాలు తెచ్చినప్పటికి, గిరిజనులకు అవగాహన లేక వాటి లబ్ధి పొందలేదన్నారు. పోడు భూముల గ్రామాలు గుర్తించి, సర్పంచ్, పీసా, ఎఫ్ఆర్వో ల ఆధ్వర్యంలో వారి వద్దనే గ్రామసభలు చేపట్టి, 100 రోజుల పాటు సెలవులు లేకుండా కష్టపడి ప్రతి పొలాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి, 100 శాతం అందరికి న్యాయం చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పట్టా హక్కు మాత్రమే కాదని, రైతుబంధు, రైతుభీమా, గిరివికాసం అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని ఆయన తెలిపారు. ఇట్టి భూముల్లో ప్రభుత్వ సాయంతో ఆయిల్ పామ్ తోటలు పెట్టవచ్చని ఆయన అన్నారు. పాస్ పుస్తకాల్లో ఆయా రైతుల భూమి ఫోటో తీసి పెట్టినట్లు, ఎలాంటి భూ గొడవల ఆస్కారం ఉండదని ఆయన తెలిపారు. మిగిలిన అటవీ భూములను సంరక్షణకు అటవీ అధికారులకు సహకరించాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని, చెట్లు, అడవిని దైవంగా భావించే ఆదివాసీలు పచ్చదనాన్ని కాపాడాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, పోడు భూములు దున్నుకొని జీవనం సాగిస్తున్న గిరిజన బిడ్డలకు హక్కు కల్పించాలని, ముఖ్యమంత్రి శాశ్వత పరిష్కారం చూపారని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే భావితరాలకు 7లో..


# మనం

## ఖమ్మం

## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



బుధవారం | 05 | జూలై | 2023 | పేజీలు : 7




# పునర్నిర్మాణం అంటే గడీల సంస్కృతా ?

### బీఆర్ఎస్ వి మధ్య యుగపు కాలం నాటి ఆలోచనలు

### సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

### జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**ఖమ్మం, జూలై 4(మనం బ్యూరో) :** తెలంగాణ పునర్నిర్మాణం అంటే గడీల సంస్కృతా అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరాలు మెయిన్‌లో....

# పశువుల అక్రమ రవాణా

- కబేళాలకు తరలి వెళుతున్న మూగ ప్రాణులు
- అరికట్టాలని కోరుతున్న జంతు ప్రేమికులు

**భద్రాచలం ,జూలై 4( మనం న్యూస్) :** పశువుల అక్రమ మార్గానికి భద్రాచలం నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా చర్ల, దుమ్ముగూడెం ,భద్రాచలం మండలాలలో పశువుల అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతోంది. అక్రమ రవాణాలను అరికట్టాల్సిన అధికారులు మామూలు మత్తులో జోగుతూ పశువుల మూగ రోదనలు పట్టించుకోవడం లేదు . దుమ్ముగూడెం, చర్ల మండలలో పశువులను అక్రమ రవణ చేసే ముఠాలు కోకొల్లలు. నెలకు సుమారు 5,000 పశువులను మెట్రో నగరాలకు తరలిస్తున్నారంటే అక్రమ రవాణా ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. చర్ల లో సేకరించిన పశువులను వెంకటాపురం, ఏటూర్ నాగారం మీదగా నిత్యం వందలాది వాహనాల్లో తరలిస్తున్నారు. ధర్మవరం ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో నుంచి సేకరించిన పశువులను భద్రాచలం మీదగా అక్రమంగా పశు వుల రవాణా జోరుగా సాగుతోంది. భద్రాచలం ఏజె న్సీ ప్రాంతంలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో పశుగ్రాసం కొరత కారణంగా పశువుల పోషణ భారంగా మారింది. దీనిని ఆసరాగా చేసుకున్న దళారులు,ఛత్తీస్గఢ్, ఒడిశా, ఆంధ్రసరిహద్దు ప్రాం తాలకు చెందిన గిరిజన గ్రామాలను టార్గెట్గా పెట్టుకున్నారు. అక్కడ నుంచే అక్రమ దందాకు తెర తీశారు. గిరిజనుల వద్ద తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసి అక్రమార్గంలో కళేబాలకు తరలిస్తు న్నారు. భారీ



సంఖ్యలో పశువులను బోలెరో, కంటైనర్. ట్రాలీ ఆటోలలో తరలిస్తున్నారు. ఈ తంతు అంతా మండలంలోని చర్ల-భద్రాచలం ప్రధాన రహదారి మీదుగా భద్రాచలం, హైదరబాద్, విజయవాడ ,వరంగల్ వంటి పట్టణాలకు సాగుతోంది. గిరిజన గ్రామా ల్లో తక్కువ ధరలకు కొనుగోలు చేసిన పశువులను మొదట చర్ల మండలం తరలించి,అక్కడి నుంచి దుమ్ముగూడెం మండలం మీదుగా తరలిస్తున్నారు..ప్రతి బుధ, గురువారాల్లో పశువుల అక్రమ రవాణా కొనసాగుతోంది. నిబంధనల ప్రకారం 14 సంవత్స రాలు నిండిన పశువులను మాత్రమే కబేళాలకు తరలించాలి. కానీ పాలిచ్చే ఆవులు, గేదెలు, లేగదూడలు. దుక్కిదున్నే ఎద్దులను సైతం వదలడం లేదు. దీనికితోడు నిబంధనలకు నీళ్లు వదిలి ఒక్కో వాహ నంలో లెక్కకు మించి పశువులను కుక్కి ఎక్కిస్తు న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా పోలీస్ సిబ్బంది, రెవిన్యూ శాఖలు. అటవీ ప్రాంతాలపై దృష్టి పెట్టడంతో మైదాన ప్రాంతాల నుంచి అక్రమంగా పశువులను అడ్డుకోవాలి. సులువుగా రవాణా చేస్తున్నారు.

**చట్టాలకి తూట్లు....?**

ఎద్దు, దున్న. బర్రె తదితర జంతువులను సంరక్షణ చూసేందుకు ఒక వ్యక్తిని నియమించాలి. వ్యవసాయానికి, బ్రీడ్ డెవలప్మెంట్కు పనికి తగిన ఏర్పాట్లు చేసి రవాణా చేయాల్సి ఉంది. రవాణాలో అవి చనిపోతే సెక్షన్ ఐపీసీ 429 ప్రకారం ప్రభుత్వం పర్మీషన్ ఇచ్చిన కబేళాలోనే వాటిని వధించాలి. తరలించే వారికి 2 నుంచి 5 సంవత్సరాల జైలు శిక్ష కానీ చిన్న వయస్సున్న పశువులను సైతం అక్రమం విధించే అవకాశం ఉంది. పశువుల అక్రమగా రవాణా చేస్తూ.. వాటిని అనుమతి లేని కబే రవాణాదారులు ఇవేమీ పట్టించుకోకుండా గుట్టుచప్పుడు కాకుండా కబేళాలకు తరలిస్తున్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మణుగూరు లయన్స్ క్లబ్



**మణుగూరు, జూలై 4 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో కమలా పురంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంబించారు.3 జూలై 23 సోమవారం సాయంత్రం లయన్స్ క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. లయన్ గాజుల రమేష్ సౌజన్యంతో కుట్టుమిషన్ను శిక్షకురాలు సౌజన్యకు వితరణగా అందించారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా సంవత్సరం పొడవునా నిరుద్యోగ యువతులకు టైలరింగ్ శిక్షణ ఇప్పించబోతున్నారూ.గురు పౌర్ణమి నీ పురస్కరించుకొని ప్రెసిడెంట్ లయన్ రాజుల పూర్ణచందర్రావు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320 ఈ. డిస్ట్రిక్ట్ లో 68 లయన్స్ క్లబ్బులకు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ నిర్వహించిన ఎన్రిచ్ క్విజ్ పోటీలో సెక్రటరీల ప్రతిభ విభాగంలో జిల్లాలో మొదటి స్థానం సాధించి,పీకాక్ అవార్డు పొందిన మణుగూరు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ షేక్ మీరా హుస్సేన్, పినపాక జూనియర్ కాలేజ్ లెక్చరర్ గాజుల శ్రీదేవి,ప్రిన్సిపాల్ శేషుబాబు,ఉపాధ్యాయులు భూక్యతార,మహాలక్ష్మి కు ఇంగ్లీష్ డిక్షనరీలను బహుమతిగా అందించారు. గురువుల సేవలను కొనియాడారు. డిక్షనరీలను లయన్ గాజుల రమేష్ స్పాన్సర్ చేశారు.సందర్భంగా సేవ గురువు, చాప్టర్ ప్రెసిడెంటు లయన్ పిల్లారి శెట్టి హరిబాబు మాట్లాడుతూ.. సమాజంలో గురువులకు విశిష్ట స్థానం ఉన్నదని విశిష్ట సేవలు అందిస్తూ. ప్రవృత్తిగా సామాజిక సేవ చేస్తున్న గురువులు సమాజానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏ శ్రీనివాసరావు జి ఎమ్ టి మెంబర్ భూక్య ప్రసాద్, సభ్యులు మంచాల వెంకట్, ఏనుగుల శ్రీనివాసరావు, కమలాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల నర్సరీల ద్వారా మొక్కలు అందజేస్తాం : ఎంపిఓ



**పినపాక, జూలై 04(మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, డిపిఓ ఆదేశానుసారంపినపాక మండలంలో గల 23 గ్రామపంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ నర్సరీలలో పెంచిన పండ్లు పూల మొక్కలను పంచాయతీలలో అందజేస్తామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. గ్రామపంచాయతీలలో ఇళ్లలో పెంచుకునేందుకు వీలుగా మామిడి ,నిమ్మ, జామ, నేరేడు, వంటి అనేక పండ్ల మొక్కలు, గులాబీ, మందార వంటి పూల మొక్కలు, అనేక రకాల డిజైన్ మొక్కలు సైతం పెంచుతున్నామని గ్రామపంచాయతీ సర్పంచులు సెక్రటరీల ఆధ్వర్యంలో ఇంటింటికి అందజేస్తామని ఎంపీఓ తెలియజేశారు. ఎక్కడైనా మొక్కలు చనిపోయినట్లుగా ఉంటే వెంటనే అక్కడ వేరే మొక్కలు నాటుతున్నట్లుగా తెలియజేశారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలను తనిఖీ చేస్తున్నట్లుగా తెలియజేశారు.అన్ని గ్రామ పంచాయతీలను పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. ప్రతిరోజు ఇంటింటికి తిరిగి తడి చెత్త ,పొడి చెత్త సేకరిస్తున్నారని కూడా తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

**భద్రాచలం, జూలై 4( మనం న్యూస్) :** జూలై 6 నుంచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ, జరిగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సిఐటియు నాయకులు ఆకోజు సునీల్ కుమార్. ఎం.బి నర్సారెడ్డి పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు గుంజా చెన్నకేశవ ,కాపుల రవి, జక్కుల కృష్ణార్జునరావు,పోలిశెట్టి శ్రీనివాస్ ,రాయల రాము తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు జీవితాంతం సీఎం కేసీఆర్ ని గుర్తుపెట్టుకోవాలి

## పోడు భూములు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, జూలై 4 (మనం న్యూస్) :** మండలంలోని అంకంపాలెం గ్రామంలో జరిగిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వందల సంవత్సరాలుగా పోడు భూముల సమస్య ఉందని దీన్ని సీఎం కేసీఆర్ అధికారులతో చాకచక్యంగా ఎవరికి ఎటువంటి వివాదాలు లేకుండా కొన్ని లక్షల మంది గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కెసిఆర్ ది అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు తెచ్చి దేశంలోనే ప్రత్యేక సీఎం గా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అలాగే ప్రతి కుటుంబంలో ఆసరా పొందే విధంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పరిపాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ని మరోసారి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోయ భాషలో మాట్లాడి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం పంచాయతీకి 211 ఎకరాల్లో 95 మంది లబ్ధిదారులకు మరియు ఆర్లపెంట గ్రామానికి నూట నాలుగు ఎకరాల్లో 57 మందికి అలాగే పూచుకుంటా పంచాయతీకి 91 ఎకరాల్లో 28 మందికి పోడు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి ఎండిఓ నాగేశ్వరరావు వివో ఆర్ డి ఓ రామారావు జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ఎంపీపీ సోయం ప్రసాద్ వైస్ ఎంపీపీ దా ర మల్లికార్జునరావు దమ్మపేట టౌన్ ప్రెసిడెంట్ యార్లగడ్డ బాబు బి ఆర్ ఎస్ యువ నాయకులు పైడి సాయికుమార్ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల రేట్లకు రెక్కలు.. జనానికి తిప్పలు

## ఇంకా తగ్గని ధరలు



**బూర్గంపహాడ్,జూలై 4(మనం న్యూస్):** ఏమి కొనట్లేదు ఏమి తినేయట్లేదు నాగులు నాగన్న అనే సినీ గేయ రచయిత రాసిన పాట ప్రస్తుతం కూరగాయల ధరలు చూస్తుంటే అచ్చు గుద్దినట్లుగా సరిపోతుంది అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీజిల్లా నాయకులు డి.పున్నంచంద్ అన్నారు. గత కొన్ని రోజులుగా కూరగాయల ధరలు మండిపోతున్నాయి దీంతో సామాన్య ప్రజలు విలలో నడుపుతున్నారు టమాటా, మిర్చి ధరలు మాత్రం పెట్రోల్ ధరలను మించిపోతుంది ముఖ్యంగా ప్రతికూరలో వేసుకుని మిర్చి ఏకంగా 180 రూపాయలకు చేరిందని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఏమి కొనలేక వండుకొని తినలేని పరిస్థితిలో బీద కుటుంబాల వారు కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని కూరగాయలు ధరలు మాత్రమే సీజన్ బట్టి పెరుగుతున్నాయి కానీ ఇటీవల వర్షాలు లేక లేక ఎండలు దంచి కొట్టడంతో నెల రోజులుగా కొన్ని కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. నెల క్రితం పోలిస్తే మూడు రేట్లు అధికంగా ఉన్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్నప్పుడు వారికి సరిపడా కొనాలంటే 500 రూపాయలు తీసుకువెళ్లాల్సిందే. గతంలో 150 రూపాయలు వారానికి సరిపడే కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు మూడు రెట్లు పెరగడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు కూరగాయల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమవుతుంది. ధరలు ఇంతలా పెరుగుతున్న రైతులకు మాత్రం గిట్టుబాటు ధర అందడం లేదు. దళారులే దోచుకుంటున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోవడంతో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూరగాయలు ధరలు పెరుగుదలకు వ్యాపారులు సిండికేట్ కావడమే కారణమని పున్నంచంద్ ఆరోపించారు. మరోవైపు మహారాష్ట్ర ఏపీ నుంచి తెస్తున్న టమాటా కూడా రేటు పెంచి విక్రయిస్తున్నారు ఇక్కడ కూరగాయల వ్యాపారులే ధరలు నిర్ణయిస్తారు వారు చెప్పిన రేటుకి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు.

## నేడు మండల కేంద్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ



**బూర్గంపహాడ్, జూలై 4 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మార్కెట్ యార్డ్ నందుప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగ కాంతారావు చేతుల మీదుగా మండలంలోని అర్హులైన గిరిజన రైతుబిడ్డలకు పోడు భూముల పట్టాల పంపిణీ చే య్ ఁ న ఁ న్నా ర్ ఁ . లబ్ధిదారులైన ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ, ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తల కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అర్హులైన వారంధరు తప్పనిసరిగా మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరుకాగలరని మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగంజగదీష్ తెలిపారు.



## భద్రాచలం ఎంఎల్ఏ ను కలిసిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ నాయకులు

**బూర్గంపహాడ్ జులై 4 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్యను కలిసి శాలువాతో సన్మానించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో గెలవడం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు భద్రాచలం ఎంఎల్ఏ పోదేం వీరయ్య తో సంభాషించారు.

# గిరిజన రైతుల పాలిట దేవుడు కేసీఆర్

## పోడు భూములకి త్వరలో రైతు బంధు విడుదల
## పోడు పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**ములకలపల్లి, జూన్ 04(మనం న్యూస్):** మండల పరిధిలో లోని పలు పంచాయతీలలో మంగళవారం నిర్వహించిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాచన్నగూడెం, ముత్యాలంపాడు, సీతాయిగూడెం, జగన్నాథపురం, పాత గంగారం పంచాయతీలలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన పోడు పట్టాలను సాగుదారులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. రాచన్నగూడెం పంచాయతీలో 191 ,ముత్యాలంపాడు పంచాయతీలో 89 ,సీతాయిగూడెం పంచాయతీలో 199, జగన్నాథపురం పంచాయతీలో ,పాత గంగారం పంచాయతీలో 135 మందికి పోడు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ..గిరిజనులకి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ,గిరిపుత్రులని సొంత బిడ్డల్లాగా చూసుకుంటుందని అందుకు నిదర్శనమే ఈ పోడు పట్టాలని అన్నారు.పోడు భూములకు పట్టాలు అనేది గిరిజనులకు అనేక ఏళ్ల నాటి కలని దానిని కేసీఆర్ ప్రభుత్వం నిజం చేసిందని అన్నారు.త్వరలో పొడుభూములకి రైతు బంధు కూడా విడుదల చేస్తారని ఇంత మంచి ప్రభుత్వాన్ని మీరు ఆదరించాలని పిలుపునిచ్చారు.గతంలో పోడు భూముల పై ఉన్న అనేక రకాల కేసులుని కూడా కేసీఆర్ ప్రభుత్వం ఎత్తివేయనుందని అన్నారు. మరల కొత్తగా అడవులని నరకవద్దని, పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనందరిదని హితవు పలికారు.కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి,జడ్పీటీసీ సున్నం నాగమణి, సర్పంచులు కారం సుధీర్,వాడే లక్ష్మి,గడ్డం భవాని,కుంజా నాగమణి,కొరసా గణపతి, ఎంపీటీసీ లు మడకం విజయ,నుపా సరోజిని,సున్నం సునీత,మండల పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు,నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు,పువ్వాల మంగపతి,పుష్పాల చంద్రరావు, ఇనుగంటి రాము,పాలకుర్తి ప్రసాద్, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.త్యాలంపాడు,సీతాయిగూడెం,జగన్నాథపురం,పాత గంగారం పంచాయతీలలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన పోడు పట్టాలను సాగుదారులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. రాచన్నగూడెం పంచాయతీలో 191 ,ముత్యాలంపాడు పంచాయతీలో 89 ,సీతాయిగూడెం పంచాయతీలో 199,జగన్నాథపురం పంచాయతీలో 360, పాత గంగారం పంచాయతీలో 135 మందికి పోడు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ..గిరిజనులకి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ,గిరిపుత్రులని సొంత బిడ్డల్లాగా చూసుకుంటుందని అందుకు నిదర్శనమే ఈ పోడు పట్టాలని అన్నారు.పోడు భూములకు పట్టాలు అనేది గిరిజనులకు అనేక ఏళ్ల నాటి కలని దానిని కేసీఆర్ ప్రభుత్వం నిజం చేసిందని అన్నారు.త్వరలో పొడుభూములకి రైతు బంధు కూడా విడుదల చేస్తారని ఇంత మంచి ప్రభుత్వాన్ని మీరు ఆదరించాలని పిలుపునిచ్చారు.గతంలో పోడు భూముల పై ఉన్న అనేక రకాల కేసులుని కూడా కేసీఆర్ ప్రభుత్వం ఎత్తివేయనుందని అన్నారు. మరల కొత్తగా అడవులని నరకవద్దని, పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనందరిదని హితవు పలికారు.కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి,జడ్పీటీసీ సున్నం నాగమణి, సర్పంచులు కారం సుధీర్,వాడే లక్ష్మి,గడ్డం భవాని,కుంజా నాగమణి,కొరసా గణపతి, ఎంపీటీసీ లు మడకం విజయ,నుపా సరోజిని,సున్నం సునీత,మండల పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు,నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు,పువ్వాల మంగపతి,పుష్పాల చంద్రరావు, ఇనుగంటి రాము,పాలకుర్తి ప్రసాద్, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో ఏఎస్పీ స్పెషల్ డ్రైవ్



**భద్రాచలం, జూలై 4(మనం న్యూస్) :** భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ద్విచక్ర వాహనాలపై నంబర్లు సరిగా లేకుండా తిరుగుతున్న సుమారు 120 బైక్లను గుర్తించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ విఎన్ రావు , సివిల్ ఎస్సై మధు ప్రసాద్ , పాల్గొన్న ట్రాఫిక్ సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు



**చర్ల, జూలై 4(మనం న్యూస్) :** చర్ల మండలం లోని సత్యనా రాయణపురం గ్రామంలో అల్లూరి సీతారామ రాజు 126 వ జయంతి సందర్భంగా మంగళ వారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మన్యం వీరుడు, పోరాటయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలను గడగడలాడించి ప్రాణ త్యాగం చేసిన తీరు ప్రతీ ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. దేశ భక్తి విషయంలో ప్రతీ ఒక్కరు అల్లూరిని స్పూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,అల్ప కాలిక విస్తారిక్ చిక్కం మోహిని,మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,ముత్తారం రత్తయ్య,ఎడవల్లి శేషగిరి రావు,కార్యదర్శి ఆలెం సమ్మయ్య కుమార్,పగడాల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎడవల్లి కృష్ణ జన్మదిన వేడుకలు

## – నిస్వార్థ నాయకుడు ఎడవల్లి : – నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గ జననేత టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ జన్మదిన వేడుకలను నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, కాంగ్రెస్ యస్సీ సెల్ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లికి శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో రాజేష్ మాట్లాడుతూ, నిగర్వి, నిస్వార్ధపరుడు, పేదల పెన్నిధి,బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతి, మంచికి మారు పేరు, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడు ఎడవల్లి కృష్ణ, అని, ఆయన నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయుఃరారోగ్యాలతో సిరి సంపదలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో



లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,, చుంచుపల్లి యస్సీ సెల్ మండల అధ్యక్షులు శనగ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, ఏరిశాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి రంగా జయంతి



**దమ్మపేట, జూలై 4(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్దవంగవీటి రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం మందలపల్లి క్రాస్ రోడ్ క్రాస్ రోడ్ నందు వంగవీటి యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి మండలం రమేష్ బాబు మాట్లాడుతూ వంగవీటి రంగా సేవలు మరువలేనివని ఒక తిరుగులేని నాయకుడిగా ఆయన ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని ఎప్పుడు అభిమానులకు కార్యకర్తలకు అండగా ఉండే రంగా పేద ప్రజల గుండెల్లో శిరస్థాయిగా నిలిచి ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డా.రమేష్ బాబు దమ్మపేట వార్డ్ మెంబర్ పగడాల రాంబాబు జనసేన మండల ఉపాధ్యక్షులు జంగా చంద్రశేఖర్, యూత్ సభ్యులు నీలం సాయి పాల్గొన్నారు

# బొగ్గు నివారణపై రైల్వే అధికారికి వినతి



**మధిర/బోనకల్ జూలై 4 ( మనం న్యూస్) :** బోనకల్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ వద్ద బొగ్గు రవాణా వలన ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఖమ్మంలోని రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జాఫర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం మాట్లాడుతూ బోనకల్లో రైల్వే వ్యాగన్ల ద్వారా బొగ్గు దిగుమతి సమయంలో అక్కడ నుండి లారీలలో ఎగుమతి సమయంలో దుమ్ము బాగా లేవడం వలన చుట్టుపక్కల నివసించే వారికి అనారోగ్యం పాలవుతున్నారని, రైల్వే ప్లాట్ ఫామ్ బొగ్గు దుమ్ముతో నిండి ఉన్నదని, ఈ డస్ట్ వలన వికలాంగుల ఆశ్రమంలో ఇద్దరు పిల్లలు చనిపోయారని బొగ్గు వ్యాగన్లను వెంటనే నిలిపివేసి మరోచోటికి తరలించాలని తెలియజేశారు. కమర్షియల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే ఈ బొగ్గు రవాణా ను బోనకల్ నుండి పందిళ్ళపల్లి స్టేషన్ కి మారుస్తామని, అప్పటివరకు దుమ్ము లేవకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సిపిఎం నాయకులు గుగులోతు పంతు, తెల్లాకుల శ్రీనివాస్, టిడిపి నాయకులు రావుట్ల. సత్యనారాయణ , వెంకట నరసయ్, ఉప్పర శ్రీను, కోలకొండ తదితరులు ఉన్నారు.

# దొడ్డి కొమురయ్యకు ఘననివాళి

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 4 (మనంప్రతినిధి) :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, బిసి సంగ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మాకొద్దు : రాయిగూడెం గ్రామస్తులు

**ఆళ్లపల్లి జూలై 4 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని రాయగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు కొమరం రామకృష్ణ తరచూ విధులకు గైరాజరు అవుతున్నారని గ్రామస్తులు విద్యాశాఖ అధికారి కృష్ణయ్య దృష్టికి తీసుకువెళ్లగా మంగళవారం ఆయన రాయి గూడెం పాఠశాలను సందర్శించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. గతం లో కాంప్లెక్స్ హెచ్ఎం రెండు పర్యాయలు షో కాస్ నోటీసు లు ఇచ్చినను అతని పద్ధతిలో ఎటువంటి మార్పు లేదని, మధ్యాహ్నం భోజనం బియ్యం ను కూడా సొంతానికి వాడుకునే వారాని, పాఠశాల నిధులను చైర్మన్ కి తెలియకుండా వాడుకొని పాఠశాలకు ఎటువంటి సామాగ్రి సమకూర్చడం లేదని, విద్యాబోధన సరిగా అందించక తమ పిల్లలు చదువులో వెనుకబడి ఉన్నారని గ్రామస్థులు వాపోతున్నారు ఈ ఉపాధ్యాయుడు మాకు వొద్దు అని గ్రామస్థులు అందరూ ఎంఈఓకి పత్రం రాసి ఇచ్చారు. ఈ



విషయం పైన ఎంఈఓ స్పందిస్తూ ఈ విషయం ను డీఈవో కి నీవేదిక పంపటం జరుగుతుంది. రామకృష్ణ ను ఆళ్లపల్లి పాఠశాలకి తాత్కాలీకంగా పంపటం జరుగుతుంది.. అప్పటి వరకు వేరే పాఠశాల ఉపాధ్యాయుడిని ఈ పాఠశాలకి పంపిస్తాను అని హామీ ఇచ్చారు.

# పాలకుల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పరకాల నాగన్న

**ఇల్లందు జూలై 04 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలో దేశెట్టి సాయి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఎనిమిదో మహాసభ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కళాకారుల ఆధ్వర్యంలో కళారూపాల ద్వారా వేలాది మంది యువతీ యువకులతో కోర్ట్ ఏరియా, నుండి ప్రదర్శన తో కొత్త బస్టాండు, ఆమ్ బజార్, జగదాంబ సెంటర్ల, మీదుగా ర్యాలీ నిర్వహించి గవర్నమెంట్ హాస్పిటల్, వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కామ్రేడ్ పగడాల వెంకన్న సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవు నూరి మధు , అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పరకాల నాగన్న లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడిచిన నేటికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను గోసపెడుతున్నారని, ఇచ్చిన నోటిఫికేషన్లకు పేపర్ రూపకల్పన జరగకముందే లికేజ్ కు పాల్పడుతున్నారని అన్నారు.ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీలు నీటిమీద బుడగలుగానే మారాయని మండిపడ్డారు. ప్రజా ఉద్యమ కారులపై నల్లచట్టాలను ప్రయోగించి నిత్యం నిర్బంధం కొనసాగిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం హరితహారం పేరిట తరతరాలుగా సాగుచేసుకుంటున్న పోడు భూములను బలవంతంగా లాక్కుంటున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హిందూ మతోన్మాదంతో పాలన సాగిస్తూ ప్రజలను, యువతను మభ్యపెడుతున్నారని కార్పొరేట్ సంస్థలకు రాయితీలిచ్చి,ప్రజలపై పన్నులబారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని తెలిపారు. చట్టసభల్లో నూతన చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగాతీసుకువస్తున్నారని, మోడీ,కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఉద్యమిస్తూనే, సమాజంలో దోపిడీ, పీడన,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, అరుణోదయ రాష్ట్రప్రధాన కార్యదర్శి దాసు, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మహేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా లక్ష్మీ నారాయణ, కునుకుంట్ల సైదులు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు చింత నర్సింహ రావు,పర్షిక రవి తదితరులు పాల్గొని మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు గౌ్రెపాటి రమేష్,పాపయ్య, డి.రవి,గణేష్, వివిధ జిల్లాల పి వై ఎల్ నాయకులు పాల్గొన్నారు.













## ఇల్లందు పట్టణ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్అండ్‌బి సీఈ, ఎంఎల్ఏ

### 10 కోట్ల డిఎంఎఫ్టి నిధులతో సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైనేజ్ డివైడర్ ఏర్పాటు

### ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు జూలై 04 (మనం న్యూస్):** ఇల్లందు లో మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్. ఆర్ అండ్ బి సి ఈ మోహన్ నాయక్ కరెంట్ ఆఫీస్ ఏరియా నుండి లలితాపురం వరకు 10 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా నూతనంగ ఏర్పాటు చేయనున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, అటు ఇటు సైడ్ డ్రైనేజీల ఏర్పాటును పరిశీలించారు. ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ లోని ప్రధాన రహదారినీ డీఎంకే ,డీ ఎం ఎఫ్ టీ ద్వారా 10 కోట్ల రూపాయల నిధులతో నిర్మించబోయే రోడ్డు డివైడర్ సెంట్ సైడ్ ట్రైన్ల పనులకు సంబంధించి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు బానోత్ హరి సింగ్ నాయక్ ఆర్ బీ సీఈ మోహన్ నాయక్ ,యస్ ఈ 4. బి లక్ష్మణ్. ఈ ఈ బానోత్ భీమ్లా ,డీ ఈ వెంకటేశ్వరరావు,ఏ ఈ లు రాంబాబు, మోతిలాల్, పరిశీలించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తేనేటీవ్ ఇందులో పాల్గొని సీఈఓ మోహన్ నాయక్ ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు , ఇల్లందు మండలం వైస్ ఎంపీపీ ప్రమోద్ సుభాష్ నగర్ సర్పంచ్, వల్లాల మంగమ్మ, ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఇల్లందు మండల ఇన్చార్జి యల్లమద్ది రవి, ఇల్లందు మండల కోషన్స్ సభ్యులు ఘాజి, రైతు సంఘం సభ్యులు పూనం కమలమ్మ, సుభాష్ నగర్ వార్డ్ నెంబర్ ఆళ్ల నాగేశ్వరావు, ఇంద్రనగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్,ప్రచార కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి సాతాల హరికృష్ణ ఇల్లందు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొందూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఏన్కూరులో ఘనంగా వంగవీటి రంగా జయంతి

**ఏన్కూరు, జూలై 4(మనం న్యూస్):** వంగవీటి మోహన్ రంగా 76వ జయంతిని రాధా రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలోని వంగవీటి రంగా విగ్రహానికి మండలి సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రంగా జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రంగా జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో దీవెన నవీన్, పసుపులేటి కృష్ణ, ఆది రవితేజ, ఉపేందర్, కొరకప్పుల శ్రీను, గాజుల నవీన్, చెర్రీ, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్ యార్డ్ నందు రికార్డ్ ధర పలికిన మిర్చి

**మధిర,జూలై 4( మనం న్యూస ):** మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు నందు కొనుగోళ్ల భాగంగా మంగళవారం మిర్చి కొనుగోలు కేంద్రంలో మార్కెట్ కమిటి చైర్మన్ బంధం శ్రీనివాసరావు సమక్షములో నిర్వహించిన కొనుగోలు మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన రైతు కుడారపు కృష్ణ మిర్చి ధర రూ . 24,500 రికార్డు ధర పలికింది . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కటికల వెంకట సత్యనారాయణ



రెడ్డి , డైరెక్టర్ సందీప్ , ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి సత్యనారాయణ , రైతులు మరియూ కోల్ స్టోరేజ్ యాజమాన్యం, వ్యాపారస్తులు , సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుళ్ళ రూపాలలో మానవుల విగ్రహాలను నిషేధించాలి

### భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగేష్ యాదవ్

### ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం, జూలై 4(మనం న్యూస్)** : దేవుళ్ళ రూపంలో మానవుల విగ్రహాలను పెట్టడం వలన దేవుళ్ళని అవమానించినట్లు అవుతుందని , ప్రజల యొక్క విశ్వాసం ను అవహేళన చేసినట్లు అవుతుందని , రాబోయే రోజులలో ఈ సంస్కృతి పెడదారి పట్టే అవకాశం ఉందని , దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఒక ప్రత్యేక చట్టం తీసుకుని వచ్చి దేవుళ్ళ రూపంలో మానవుల విగ్రహాలను నిషేధించాలని భారత యాదవ సంగతి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్ , జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు . స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా కొంతమంది పని కట్టుకొని రాజకీయ కుట్ర కోణంలో దేవుళ్ళ రూపాలను మానవులకు అంటగట్టి విగ్రహాన్ని రూపొందించడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు . జాతీయ రాజకీయాలను ప్రభావితం ప్రభావితం చేసి , తెలుగు ఖ్యాతిఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన



నందమూరి తారక రామారావు ఎవరికి వ్యతిరేకం కాదని , ఆ విగ్రహాన్ని దేవుళ్ళ రూపంలో ఆవిష్కరించరాదని న్యాయస్థానం స్టే విధించి తీర్పు ఇచ్చినప్పటికీ , చట్టాన్ని ఉల్లంఘించి విగ్రహాన్ని పెట్టాలని ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని , దీనిపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో కాస్త యాదవ సంఘం నాయకులు లిక్కి కృష్ణారావు , అల్లిక సంతోష్ , నాగరాజు దాసరి నాని యాదవ్ గజ్జి రవి , గజ్జి కోటేశ్వరరావు , పచ్చిపాల వీరబాబు , దాసరి ఉదయ్ , జి రామారావు , అప్పారావు , మల్లికార్జునరావు , హరికృష్ణ , రోహిత్ , ఉపేందర్ , బి.శ్రీను , సురేష్ , నాగరాజు , నాగేంద్రరావు పాల్గొన్నారు .

# దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**తిరుమలాయపాలెం, జూలై 4 (మనం న్యూస్)** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవన్ లో దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ రావుల వెంకట రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహోత్సవ రైతాంగ పోరాటంలో నిజాం నవాబు మూకల చేతిలో తుపాకీ గుండ్లకు మొట్టమొదటిగా బలిగావించినటువంటి యోధుడు దొడ్డి కొమరయ్య ని ఆయన ఆశయ సాధన కోసం ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మూడువేల మంది యువకిశోరాలను పట్టణ పెట్టుకున్నారని వేలాది గ్రామాలను విముక్తి కల్పించి నిజాము నవాబులు తరిమికొట్టిన చరిత్ర వీరులకుందని ఆ ఉద్యమంలో విరోచితంగా అమరైనటువంటి దొడ్డి కొమరయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు రావు వెంకట్రామిరెడ్డి మట్ట ప్రసన్న పద ముత్తు మంగయ్య మందుల వెంకన్న లంజపల్లి నవీన్ తరాల ఐలయ్య ఎలమంద వీరయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# బంధువులేగా అని ఇంట్లోకి రమ్మంటే మమ్మల్నే బయటకి వెళ్ళమన్నారు

**తిరుమలాయపాలెం, జూలై 4( మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన బొజ్జ .భద్రమ్మ ,కొడుకు చిరంజీవిఅనే ఓ యువకుడు కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తుండేవాడు తండ్రి చిన్న వయసులోనే మరణించడంతో తల్లిని సాదుకుంటూ జీవనం సాగిస్తున్నాడు సుమారు 23 సంవత్సరాల క్రితం అదే గ్రామంలో ఉన్న షేక్ పకీర అనే ఓ రైతు దగ్గర జీతం ఉండి పెంకుటిల్లుతో ఉన్న సుమారు మూడు గంటల నర భూమిని కొనుక్కొని అందులోనే ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నాడు ఇదే తరుణంలో బీరోలు గ్రామానికి చెందిన చిరంజీవి సొంత చిన్నమ్మ బాబాయ్ అయినటువంటి మొండితోక ఉప్పమ్మ నాగయ్య లు బతుకుదెరువు కోసం జూపెడ గ్రామం కు వచ్చి ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు ఇలా రెండు మూడు ఇండ్లను వాళ్ళ యజమానులతో గొడవ పెట్టుకొని ఇల్లులు మార్చారు అదే తరుణంలో సొంత అక్క అయినటువంటి భద్రమ్మ నీ ఆశ్రమం కోరారు సొంత చెల్లె కావడంతో ఆ సమయంలో ఆమె గర్భిణీ గా ఉండడంతో భద్రమ్మ సరేలే అని అంగీకరించి వాళ్ళు ఉంటున్న ఇంట్లోనే ఉంటూ ఆ తర్వాత పక్కన చిన్న గుడిసె వేసుకోమని చెప్పినది. అలాగే ఉప్పమ్మ నాగయ్య కిరాయి లేకుండా ఉంటున్నారు. ఇలా కొంతకాలం గడిచిన తర్వాత బొజ్జ చిరంజీవి ఇక్కడ జీవనం ఇబ్బందిగా ఉండడంతో పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు అక్కడ సుమారు 10 సంవత్సరాలు అక్కడే



ఉన్నారు ఈ తరుణంలో ఎవరు లేని సమయంలో సొంత చిన్నమ్మ అయినటువంటి మొండితోక భద్రమ్మ నాగయ్య లు చిరంజీవి వాళ్ళ అమ్మకి తెలియకుండా కొందరు కాంగ్రెస్ నాయకుల అండదండలతో వాళ్ళు ఉంటున్న జాగాలో సిమెంట్ పిల్లలతో ఇల్లును నిర్మించుకొని. ఇది మాదే అని అంటున్నారు చేసేదేమీ లేక పెద్ద మనుషులను ఆశ్రయించిన గాని ఎవరి మాట వినకుండా ఇతర గ్రామాల నుండి రౌడీలు తెచ్చి చిరంజీవి వాళ్ళ అమ్మను రౌడీలతో దాడి చేపించి ఇంకోసారి మా ఇంటి మీదికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు ఇట్టి విషయాన్ని ఎవరికి తెలియదు చేసినా పట్టించుకోవట్లేదని చిరంజీవి ఆరోపిస్తున్నారు కావున మా యందు దయవుంచి మాకు న్యాయం జరిగేలా చూడమని చిరంజీవి వాళ్ళ అమ్మ కోరుకుంటున్నారు.

# మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

### ఘన నివాళి అర్పించిన బిజెపి నాయకులు

**మధిర,జూలై 4(మనం న్యూస్):** మన్యం వీరుడు , భారతదేశ స్వతంత్రాన్ని పొందేందుకు తన వంతు కృషి చేసి మన్యం ప్రజలను చేసిన అల్లూరి సీతారామరాజు జన్మదిన పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. జయంతి వేడుకలతో పాటుగా స్వామి వివేకానంద మరియు దొడ్డ కొమరయ్య వర్ధంతి సందర్భంగా వారికి బిజెపి నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,అల్పాకాలిక విస్తరక్ దంతినాడ అప్పలచారి, పట్టణ మరియు మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కొప్పురావూరి, రామయోగేశ్వరరావు, మర్శకట్ల స్వర్ణకర్, మండల ఉపాధ్యక్షులు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము, పింజారి ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### బిఎస్‌పి పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు వేన్నే బోయిన రమేష్

**తిరుమలాయపాలెం, జూలై 4 ( మనం న్యూస్) :** పీడిత ప్రజల విముక్తి కోసం తన ప్రాణాన్ని సైతం నిజం నిరంకుశ పాలకులకు తుపాకి తూటలకు ఎదురొడ్డి నిలిచి ప్రాణాలర్పించిన ధన్యజీవి దొడ్డి కొమరయ్యని బిఎస్పి పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు వెన్నెబోయిన రమేష్ పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయంలో జరిగిన దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బహుజనులు ను అనగా రీ వర్గాల ప్రజలను అణిచివేతకు గురి చేయటంతో వేయడంతో బహుజనలందరూ ఏకమై నిజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా తూపాకి తూటాలకు ఎక్కుపెట్టిన తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన మహోన్నత వ్యక్తి దొడ్డి కొమరయ్య అని ఆయన అన్నారు బీఎస్పీ అధికారం కోస్తేనే దొడ్డి కొమరయ్య ఆశయాలు నెరవేరుతాయని ఆయన తెలిపారు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను నేడు పాఠ్యపుస్తల్లో ప్రచురించి ఆయన చేసిన త్యాగాలను నేటి తరానికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు హలవత్ బిక్కు నాయక్ అధ్యక్షుత న జరిగింది ఈ కార్యక్రమం లో పాలేరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు నల్లగట్టు శంకర్ మహారాజ్, మండలం కార్యదర్శి ఐలపోంగు వెంకన్న, మండల నాయకులు కొమ్ము వీరబాబు, నాయకులు సురేష్ నాయక్, వెంకన్న, మురళి, అతిరం, పాల్గొన్నారు



# మధ్యాహ్న భోజన కార్మికుల టోకెన్ సమ్మె జయప్రదం చేయండి

### సిఐటియు మండల కన్వీనర్ వసపంగు వీరన్న

**తిరుమలాయపాలెం, జూలై 4 (మనం న్యూస్) :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు తిరుమలాయపాలెం మండలంలోని ఎంఈఓ ఆఫీసు నందు టోకెన్ సమ్మె నోటీసును మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వసపొంగు వీరన్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఏరియర్స్ తో సహా జీవో నెంబర్ 8 ప్రకారం చెల్లించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థ కు అప్పజెప్పడాన్ని విరమించాలని పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 2023 జులై 10 11 12 తేదీల్లో మూడు రోజులు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. తర్వాత మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే జులై 13 నుండి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు నాయని పద్మ లింగంపల్లి కాశమ్మ రావెళ్ల రాంబాయి కోట్ల వినోద కత్తుల ప్రమీల వల్లపు రాణి గడ్డం పద్మ వల్లపు మహేశ్వరి రావెళ్ల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం సభతో కేసీఆర్ కు భయం పట్టుకుంది

## --అడ్డంకులు సృష్టించినా సభ విజయవంతం చేసిన కార్యకర్తలు
## --కాంగ్రెస్ అధిష్టానమే శిరోధార్యంగా పనిచేస్తాం
## --విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయి



**కారేపల్లి, జూలై4 (మనం న్యూస్) ;** ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ సభతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు భయం పట్టుకుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్ అన్నారు. మంగళవారం కారేపల్లి లోని లక్ష్మీ నరసింహ గార్డెన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ భాయ్ మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఖమ్మం సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి కృతజ్ఞతలు అన్నారు. సింగరేణి మండలంలోని కాంగ్రెస్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసామన్నారు. పాత కొత్త అని తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ ఎవరికి వచ్చినా శక్తివంచన లేకుండా పనిచేస్తామని, సర్వేల ప్రకారమే ప్రజల మధ్య ఉన్న నాయకులకి టికెట్ దక్కుతాయని ఇప్పటికే పీసీసీ ప్రకటించినదని ఆ దిశగా నిరంతరం ప్రజల్లో ఉండేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం, దేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ పని చేస్తుందని ఆ దిశగానే తామంతా పని చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం ఖమ్మం వైపు చూస్తోందని ఆదిశగానే ఖమ్మం సభను ప్రజలందరూ ఎన్నికల ప్రభావం మొదలైందని భావిస్తున్నారన్నారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత నాయకులు నుంచి ప్రజల్లోకి స్పష్టంగా వచ్చేసిందని అందుకు నిదర్శనమే ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని దాటుకుంటూ ఖమ్మం సభకు చేరడం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గూగులోత్ శ్రీను నాయక్, సర్పంచ్ అజ్మీరా నరేష్, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి బాయ్, షేక్ మసీద్ పాషా,భూక్య మాన్సింగ్, హేమ్లు, జర్పల ధోని నాయక్, గుంపిడి నాగేశ్వరరావు, బానోత్ మంగీలాల్, లాకావత్ గోపీనాథ్, అజ్మీరా కిషన్, చందర్, మల్లేష్ పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



**మధిర,జూలై4(మనం న్యూస్):** మధిర డిపో చెందిన టీఎస్ 04 యూసి0345 బస్సులో ది.04.07.2023 నాడు అనిగండ్లపాడు గ్రామస్తురాలైన సావిత్రి అను ప్రయాణికురాలు వైరా బస్టాండ్ నందు బస్సు ఎక్కి బస్సు కదులుతన్న సమయంలో తన కొడుకు ఎక్కలేదని బస్సు నందు తన వెంట తెచ్చుకున్న బ్యాగ్ ను మర్చిపోయి హడావిడిగా దిగి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత తన బ్యాగ్ బస్సు నందు మర్చిపోయినట్లు వైరా బస్టాండ్ కంట్రోలర్ వద్ద తెలియజేసినది. వెంటనే కంట్రోలర్ ఆర్ ఉప్పలయ్య బస్సు కండక్టర్ ఐన జీ సుశీల(826345) కు ఫోన్ చేయగా బస్సు మొత్తం వెతికి బ్యాగ్ ను గుర్తించి బ్యాగ్ ను భద్రంగా తీసుకెళ్లి డిపోలో సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. బ్యాగ్ నందు అక్షరాల 2 లక్షల నగదు, బ్యాంకు బుక్, బట్టలు మరియు ఆధార్ కార్డులు ఉన్నాయి.ఈ నగదును సెక్యూరిటీ సిబ్బంది, టీఐ 3 టి సి ఎన్ రెడ్డి సమక్షంలో మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం చేతుల మీద సావిత్రి మరియు తన కొడుకు జామల్లానాయక్ కు అందజేశారు. దీనికి వారు కండక్టర్కు, డిపో మేనేజర్ కి ఆర్టీసీ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసారు. మేము బస్సులో రాకున్ననూ బ్యాంకు లో మాదిరిగా చాలా భద్రంగా మా నగదు మాకు అందజేసినారని ఇందుకేనేమో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అంటారు అని ఆమె తన కొడుకు ఇద్దరు సంతోషం వ్యక్తం చేశారు.

# నూతన పిఆర్సి కమిషన్ ని నియమించి వెంటనే ఐఆర్ని ప్రకటించాలి

## డిమాండ్ల పరిష్కారం కోరుతూ మధిర ఎస్ టి ఓ కి వినతి




**మధిర,జూలై4(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నూతన పిఆర్సి ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు టి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిఆర్సిని నియమించి వెంటనే ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్లు, జీతాలు చెల్లించాలని.. పెండింగ్లో ఉన్న రెండు డి ఏ లను విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, పెన్షనర్లనుంచి మినహాయించే కమ్యుటేషన్12 సంవత్సరాలకు కుదించాలని, 398 వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఈ హెచ్ ఎస్ కింద అన్ని కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మధిర ఎస్ టి ఓ గారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఎన్. వీరబాబు, ఎస్ నాగేశ్వరరావు, మధు, మీరా ఖాన్, టి ఆంజనేయులు, ఎం ఆశీర్వాదం, డివిజన్ బాధ్యులు ఏ భాస్కరరావు, విశ్రాంత ఎండిఓ మురహర్రావు, గౌసుద్దీన్, ఎస్ ధనలక్ష్మి, వై జ్యోతి, ఫణింద్ర కుమారి, ఎం అరుణకుమారి, సిహెచ్ అరుణకుమారి, ఎన్ పద్మావతి, జి నాగేశ్వరావు, బి సుబ్బరాజు, పున్నారెడ్డి, బి ప్రభాకర్, టి వెంకటేశ్వరరావు, డి బుచ్చిబాబు, యస్.రాజారావు, వై రాఘవులు, జాన్ వెస్లీ, ఏడిపి మూర్తి, తల్లప సాయి, కె.అమర లింగం, పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన చావా: మహమ్మద్ మౌలానా



**తిరుమలాయపాలెం, జులై 4 ( మనం న్యూస్) :** భూమికోసం,భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేత బట్టి పేద ప్రజల పక్షాన నిలబడిన గొప్ప పోరాట యోధుడు కామ్రేడ్ చావా వెంకటేశ్వరరావు అని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ మహమ్మద్ మౌలానా అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు చావా వెంకటేశ్వరరావు 8 వ వర్ధంతి సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు భూస్వాములకు,పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడి వేల ఎకరాల భూమిని పేదలకు పంచిన ధైర్యశాలి చావా వెంకటేశ్వరావు అని కొనియాడారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించి అంకితభావంతో పనిచేసిన ఆయన పేదల పక్షాన నిలిచారని తెలిపారు. పార్టీలో చీలిక వచ్చిన తర్వాత కూడా భారత కమ్యూనిస్టు పార్టీలో ఉండి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పేద ప్రజలకు కొండంత అండగా నిలబడి పోరాటం చేశారన్నారు.తొలుత చావా వెంకటేశ్వరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వర్ధంతి సభకు తిరుమలాయపాలెం, కొక్కిరేణి,ఎర్రగడ్డ,కాకరవాయి తదితర గ్రామాల నుంచి సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చావా కుమారుడు, డిసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ,సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ,సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు,సీనియర్ నాయకులు చింతలపూడి కృష్ణయ్య,ఇంటూరి వెంకటేశ్వరరావు,మన్నే పల్లి జనార్ధన్,సర్పంచ్ గంటా నిర్మల కృష్ణ, చావా రాజేష్,చావా వెంకట్రావు,నంబూరి శేషు,చావా అభిమానులు,సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం



**తిరుమలాయపాలెం, జూలై 4 (మనం న్యూస్):** మండల పరిధిలోని సుద్దవాగు తండా కు చెందిన బానోత్ కనికి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా మృతి వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆర్మీ రవి మృతిదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అందించిన 10000 రూపాయల్లో ఆర్థిక సహాయాన్ని మృతి రాలు కుటుంబ సభ్యులకు అందజేశారు టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ శాఖ అధ్యక్షులు పాచ్చ నాయక్ బాలు వాంకుడోత్ రవి మైసూరు మంగీలాల్ ఇతరులు పాల్గొన్నారు



# అల్లూరి పోరాటాలు స్ఫూర్తిదాయకం

## సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి టౌన్, జులై 4 (మనం న్యూస్):**మన్యం వీరుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్బంగా సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, కొడిమెళ్ల అప్పారావు తదితులున్నారు.



# ఘనంగా వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు..

**ఎర్రుపాలెం, జూన్ 4 (మనం న్యూస్) :** ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు వంగవీటి మోహన్ రంగ 76వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు,వంగవీటి మోహన రంగ అభిమానులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**మధిర,జూలై4(మనం న్యూస్):** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు ఉద్యమ సూర్యుడు బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు గడ్డం భద్రయ్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి, మతిస్థిమితం లేని వారికి కేకు పండ్లు స్వీట్లు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాప కురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన భద్రయ్య కుటుంబ సభ్యులు భార్య, కూమారులు, కోడళ్ళు, మనవడు, మనుమరాలు కు ప్రత్యేక ధన్యవాదాలు భద్రయ్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దోర్నాల సంతోష్, వేల్పుల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.



## మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందం అవగాహన

**తిరుమలాయపాలెం, జూలై 4 (మనం న్యూస్) :** సమాజంలో ప్రజలు మూఢనమ్మకాలు నమ్ముకొని ఎన్నో విధాలుగా మోసపోతున్నారని వారికి అవగాహన కల్పించేందుకు పోలీస్ కళాబృందంచే మండల పరిధిలోని చంద్రు తండా గ్రామపంచాయతీలో ఎస్ఐ వరాల శ్రీనివాసరావు ఏఎస్ఐ రాఘవయ్య ఆధ్వర్యంలో కళాకారులచే కళా ప్రదర్శన నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు మూఢనమ్మకాలతో నష్టపోవద్దని గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల వద్ద ఎలాంటి వ్యక్తిగత రహస్యాలు చెప్పొద్దని ఇటీవల కాలంలో ప్రజలు ఎక్కువగా ఆన్లైన్ మోసాలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి తమ బ్యాంకు ఎకౌంట్లో ఓటీపీలను ఎవరికి తెలియజేయదని నేరుగా బ్యాంక్ అధికారుల దగ్గరికి వెళ్లి చెక్ చేసుకోవాలని సూచించారు ఆడపిల్లల తల్లిదండ్రులు పిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాలని 18 సంవత్సరాలలోపు వివాహాలు జరిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ వరాల శ్రీనివాస్ ఏఎస్ఐ రాఘవయ్య స్థానిక సర్పంచ్ బోడ మంచనాయక్ పోలీస్ కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## లీడర్ షిప్ డెవలప్మెంట్ కమిషన్

**మధిర,జూలై 4(మనం న్యూస్ ):** మధిర నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్-కమిటీల నియామకం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి లీడర్షిప్ డెవలప్మెంట్ కమిషన్కు సంబంధించిన కమిటీలు కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో గెలిస్తే అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కమిటీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.





## కూపన్ల పేరుతో విచ్చలవిడిగా ఇసుక దందా

**అన్నపురెడ్డిపల్లి, జూలై 4(మనం న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో గత కొంతకాలంగా కూపన్ల పేరుతో విచ్చలవిడిగా ఇసుక దందా సాగుతోంది. గృహ నిర్మాణాలు ఇతర నిర్మాణలకు అవసరమగు ఇసుకను..వ్యాపారంగా మలుచుకొని. అధిక ధనార్జనే ధ్యేయంగా వివిధ ప్రాంతాలకు తరలిస్తూ ట్రాక్టర్ల యజమానులు కొంతమంది దందా నడిపిస్తున్నారు.ప్రశ్నించిన వారికి తహశీల్దార్ నుంచి కూపన్లు తీసుకున్నామంటూ సాకులు చెబుతూ వ్యాపారం సాగిస్తున్నారు. ఇసుక తరలింపు విషయంపై సంభందిత అధికారులను వివరణ కోరగా సరైన స్పందన ఉండట్లేదు. విచ్చలవిడి ఇసుక దందా వ్యాపారం వైపు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై ముడుపులు మూడుతున్న ఏమో అన్న అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు పలువురు గ్రామస్తులు.ఇసుక మాఫియాను అధికారులు అడ్డుకోకపోతే రానున్న రోజుల్లో పారుదల సాగే వాగులో ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడి భూమి వరదకోతకు గురవ్వాల్సి వస్తుందని. భూగర్భ జలాలు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడతాయని ప్రమాదం జరగ ముందే ఇసుక మాఫియా ను అరికట్టాలని. గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# బాలల భవిష్యత్తును తీర్చి దిద్దాలి

### – జిల్లా కలెక్టర్ అనుదీప్
### – మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 4 (మనంప్రతినిధి) :** తప్పుదోవ పట్టిన బాలల భవిష్యత్తును తీర్చి దిద్ది బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . మంగళవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మహిళా , శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్ , ఆపరేషన్ స్మ్రైల్ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడికి వెళ్లకుండా పనులు చేస్తున్న బాలలను గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు . వివిధ కారణాల వల్ల దారి తప్పిన వారిని సక్రమమార్గంలో నడిపించకపోతే పెద్దయ్యాక సమాజానికి శత్రువులుగా తయారవుతారని అటువంటి వారి పట్ల ఆదరణ చూపి సక్రమమార్గంలో నడిపిస్తే మంచివాళ్లుగా తయారై సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని చెప్పారు . ఇలాంటి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు . రెస్క్యూలో గుర్తించిన బాలలకు బావిజీవితాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు . బాలలు పనిచేస్తున్న హాట్స్పాట్స్ గుర్తించాలని , యజమానులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని , గుర్తించిన హాట్స్పాట్స్పై నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు . ఆపరేషన్ ముష్కాన్లో గుర్తించిన చిన్నారులు ఎక్కడి నుండి వస్తున్నారన్న కారణాలను విశ్లేషించాలని చెప్పారు . రెవిన్యూ , పోలీస్ సహాకారంతో ఇటుకబట్టీలు తనిఖీ చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని కార్మిక అధికారులను ఆదేశించారు . ఆపరేషన్ ముష్కాన్ , స్మైల్లో గుర్తించిన బాలలకు సంక్షేమ వసతిగృహాల్లో రిజర్వేషన్లు ప్రకారం విద్యాభాసానికి సీట్లు కేటాయించాలని చెప్పారు . అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏ శాఖ రోల్ ఆ శాఖ పోషించాలని చెప్పారు . ఆపరేషన్ ముష్కాన్ , స్మైల్ కార్యక్రమాలపై సోమ , గురువారాల్లో నివేదికలు అందచేయాలని చెప్పారు . బాలల సంరక్షణ కేంద్రాల్లో సౌకర్యాలను తనిఖీ చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు . అన్ని సౌకర్యాలు ఉన్నట్లు నివేదికలు ఇస్తే తదుపరి ఏదేని సంఘటన జరిగినా అందుకు సంబంధిత శాఖ సిబ్బందిని బాధ్యులను చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . పోక్సో బాదితులకు ప్రభుత్వం అందించు ఆర్థిక సహాయం అందించుటలో చిరునామాలు లభించిన బాధితుల సమాచారం పోలీస్ శాఖ ద్వారా సేకరించాలని చెప్పారు . జిల్లాలో ఇప్పటి వరకు 389 మంది బాధితులకు కోటి 54 లక్షల 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు . పరిహారం అందించేందుకు పెండింగ్ ఉన్న 8 మంది బాదితుల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించు విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారికి సూచించారు . బాల్య వివాహాలు జరుగుతున్న మండలాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు . బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని చెప్పారు . మిషన్ వాత్సల్యకు 372 దరఖాస్తులు రాగా వాటిలో పెండింగ్ ఉన్న 365 దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . అనంతరం ఆపరేషన్ ముష్కాన్ , ఆపరేషన్ స్మ్రైల్ కార్యక్రమాల గోడపత్రికలను ఆవిష్కరించారు . ఈ సమావేశంలో మహిళా శిశు , వయోవృద్ధుల సంక్షేమాధికారి సబిత , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు , కార్మిక అధికారి షర్ఫుద్దీన్ , బాలల సంరక్షణ అధికారి హరికుమారి , బాలల సంరక్షణ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .




## కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### – రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య
### – పండితాపురం ఘటనలో గాయపడిన వారికి పరామర్శ

**ఖమ్మం, జూలై 4(మనం న్యూస్) :** కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి పండితాపురం గ్రామంలో జరిగిన దాడి ఘటనలో గాయపడి ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు హన్మంతరావు ప్రోద్బలంతోనే తమ పార్టీకి చెందిన మేకపోతుల మహేష్ గౌడ్, బాణోతు రామచంద్రు, బత్తుల నాగరాజుల సహా మరికొంతమంది పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుండాలు కొంతమంది దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ను కాదని కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఓర్వలేకనే ఫ్యాక్షన్ రాజకీయాలకు బీఆర్ఎస్ తెరలేపిందని దుయ్యబట్టారు. నిందితుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కనకయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్టేషన్ ఎదుట తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.



## పోడు పట్టాలకు ప్రభుత్వ...

(మొదటి పేజీ తరువాయి)

అన్యాయం చేసినవారం అవుతామన్నారు. అటవీ భూములను కాపాడడానికి అందరూ కృషి చేయాలన్నారు. అడవి నరకివేతకు సహకరించవద్దని ఆయన తెలిపారు. పట్టా కలిగిన సాధారణ రైతులకు కలిగే లబ్ది పోడు రైతులు పొందుతారన్నారు. ప్రభుత్వం 3900 కు పైగా తండాలు, గూడెం లను గ్రామ పంచాయతీలుగా మార్చిందన్నారు. పట్టాదారునికి ధరణి లో ఎంత రక్షణ ఉంటుందో పోడు వారికి అంతే ఉంటుందన్నారు. రైతుబంధు, రైతుభీమా, గిరివికాసం, సీతారామ జలాలు, బ్యాంక్ రుణాలు అన్ని రకాల లబ్ది వుంటుందన్నారు. ప్రతి గిరిజన గూడెం కు కరంట్ ఇచ్చామన్నారు. పట్టాలిచ్చి, హక్కులు కల్పించాక, పోడు కేసులకు అర్థం లేదని, సీఎం అన్ని పోడు కేసులను ఎత్తివేశారన్నారు. బంజారా భవన్, ఆదివాసి భవన్ నిర్మించినట్లు, సంత్ సేవాలాల్, కొమురం భీం జయంతులు అధికారికంగా జరుపుతున్నట్లు ఆయన అన్నారు. గిరిజన రైతులకు 8305 కోట్లు రైతుబంధు క్రింద వారి ఖాతాల్లో జమచేసినట్లు ఆయన అన్నారు. యాతాలకుంట గిరిజనులు సర్వే కు సహకరించాలని, అధికారులు అవగాహన కల్పించాలని, ఈ అవకాశం మళ్ళీ రాదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ భద్రాచలం పీవో గౌతమ్ పోట్రూ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, ఎఫ్డీవో మంజుల, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ మహేష్, ఎంపిపి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దయన్న జన్మదిన వేడుకలు

**తొర్రూరు, జూలై 4 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పల్లె పట్టణం అనే తేడా లేకుండా ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలు నిర్వహించారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పాటిమీది ఆలయంలో పూజలు నిర్వహించారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మాట్లాడుతూ....మంత్రి దయన్న ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తొర్రూరు మండలం లో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక మౌలిక సౌకర్యాలు కల్పించబడ్డాయని గుర్తు చేశారు.గత ప్రభుత్వాల హయాంలో వెనుకబడ్డ మండలాన్ని మంత్రి దయాకర్ రావు ముందు వరసలో నిలిపాడని తెలిపారు.మంత్రి దయాకర్ రావు ఆయురారోగ్యాలతో కలకాలం ఆనందమయ జీవితం గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి



రామచంద్రయ్య,ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, రైతు సమితి జిల్లా సభ్యుడు కిషోర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి,కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు,గుగులోతు శంకర్, నర్కుటి గజానంద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్, సర్పంచ్లు హపావత్ సురేష్,కాలు నాయక్, శారద రమేష్,పందుల యాకయ్య, నాయకులు గుండాల నర్సయ్య, నల్లమాస ప్రమోద్,జై సింగ్ నాయక్,కర్నే నాగరాజు,కుర్ర శ్రీనివాస్, వల్లపు మల్లయ్య, ఎర్ర సంపత్, బోజు నాయక్,రాయిశెట్టి వెంకన్న, బోడ భాస్కర్,బిక్షపతి,ఉపేందర్, దామోదర్ రెడ్డి,రమేష్, ఆశయ్య, సాయికృష్ణ,గోసంగి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

**పెద్దవంగర, జూలై 4, (మనం న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, మంగళవారం రోజున మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు దయాకర్ రావు 67వ పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటారు, ప్రతి గ్రామంలో దయన్న చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, మాజీ ఏఎంసి చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఎస్ఏసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల నాయకులు బొమ్మరబోయిన రాజు యాదవ్, పసులేటి వెంకటరామయ్య, రెడ్డబోయిన గంగాధర్, బండారి వెంకన్న, ఎరసాని రామ్మూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించాలి...

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్

**మహబూబాబాద్, జూలై 04 (మనం ప్రతినిధి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీలు నిర్వహించి ప్రజలకు జనాభా పెరుగుదలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం ఐడి ఓసి లోని వైద్యశాఖ కార్యాలయంలో 11-07-2023న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యాధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి హరీష్ రాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.సి.ఎచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమా గౌరీ, మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీలు చేపట్టాలని, జనాభా పెరుగుదల గురించి అవగాహన కల్పించాలని, తాత్కాలిక పద్ధతిలు మరియు



పర్మినెంట్ పద్ధతులపై అవగాహన కల్పించాలని, మొదటి కాన్పు రెండవ కాన్పు మధ్య ఎడము ఉండేలాగా, తాత్కాలిక పద్ధతులు వాడే లాగా అవగాహన కల్పించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ గారు, ఇంచార్జి డిప్యూటీ డెమో కెవి రాజు,హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, డీపీఎంఓ రుక్కుద్దీన్, పురుషోత్తం, వైద్యాధికారులు మరియు హెల్త్ సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

# ఉత్తమ డ్రైవర్ గా అవార్డు అందుకున్న రామగిరి మురళి

**తొర్రూర్, జూలై 4 (మనం న్యూస్):** తొర్రూర్ డిపో నుండి ఉత్తమ డ్రైవర్ గా రామగిరి మురళి మంగళవారం హైదరాబాదులో బస్ భవన్ యందు ఆర్టీసీ ఎండి సాజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తాను అవార్డుకు ఎంపికైనందుకు




చాలా గర్వంగా ఉందన్నారు నా విధి నిర్వహణలో భాగంగా ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించానన్నారు. ఈ అవార్డు వచ్చిన సందర్భంగా తోటి డ్రైవర్లు కండక్టర్లు సంతోషాన్ని వెళ్ళబుచ్చారు

మనం మహబూబాబాద్

# ఉత్తమ కండక్టర్ గా అవార్డు అందుకున్న మాచర్ల శంకర్ గౌడ్

**తొర్రూర్ జూలై04 (మనం న్యూస్):** తొర్రూర్ డిపో నుండి ఉత్తమ కండక్టర్ గా మాచర్ల శంకర్ గౌడ్ మంగళవారం హైదరాబాదు లో బస్ భవన్ యందు ఉత్తమ కండక్టర్ గా ఆర్ టిసి ఎండి సజ్జనార్ చేతుల మీదు గా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భం గా మాచర్ల శంకర్ గౌడ్ మాట్లాడుతూ నేను అవార్డ్ కు ఎంపికైనందుకు చాల గర్వం గా ఉందన్నారు.నా విధి నిర్వహణ లో భాగం గా ప్రయాణికుల ను సురక్షిత,ప్రాంతాల కు ఎలాంటి సమస్య లేకుండా గమ్య స్థానం కు తరలించానన్నారు.తోటి కండక్టర్ కంటే నేను ప్రయాణించే మార్గం లో సంస్థ కు లాభాలు తీసుకువచ్చానని డ్యూటీ సమయాణి కంటే ముందే డిపో కు చేరుకుంటానన్నారు.బస్సు లో ఎటువంటి సమస్య రాకుండ ప్రయాణికుల తో




మృధు స్వభావి తో,డిపార్ట్ మెంట్ తో స్నేహం గా ఉంటానని సంస్థ బాగుంటేనే మేము బాగుంటామని అన్నారు.తెలంగాణ ఆర్ టిసి ఎండి కి సజ్జనార్ కు తోటి సంస్థ వారి కి కృతజ్ఞతలు తెలియ చేసాడు.ఈ అవార్డు వచ్చిన సందర్భం గా తోటి కండక్టర్ లు,డ్రైవర్,లు,తదితరులు,సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**పెద్దవంగర, జూలై 4, (మనం న్యూస్) :** పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ అన్నారు, మంగళవారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని జిల్లా



అధ్యక్షులు వేముల వెంకన్న ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, ఆడెపు సంజీవ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సంఘం అధ్యక్షులుగా వేముల రాజు, ఉపాధ్యక్షులుగా వేముల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొల్ల రవికుమార్, కోశాధికారిగా ఎనగందుల హరీష్, గౌరవ అధ్యక్షులుగా కూరపాటి తిరుమలయ్య, గౌరవ సలహాదారుడిగా వేముల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా జగదీష్, వెంకటయ్య, వెంకటనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కమిటీ గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి సదానందం, గౌరవ సలహాదారుడు గుండు శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు పంపిణీ

**మహబూబాబాద్ రూరల్, జూలై 4(మనం న్యూస్):** స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో మహబూబాబాద్ మండలం పి.ఎస్. గడ్డిగూడెం తండా ప్రాథమిక పాఠశాలలో కొండ్లే వెంకట కుమార్ కుమారుడు కొండ్లే జతన్ రాజన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు 25 మందికి బ్యాగులు. పెన్నులు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు ఉంటుంది అన్నారు. ఇంకా అనేక స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయటకు ముందుకు రావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. రాంజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు సహకారం చేస్తున్న దాత కొండ్లే వెంకట కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో దాత కొండ్లే వెంకట కుమార్, సర్పంచ్ భూక్య వస్తాం , విద్యా కమిటీ చైర్మన్ బాదావత్ హరిదాస్ ఉపాధ్యాయులు బెల్లీ డాన్ రూప్, గ్రామస్తులు భీముడు, కిషన్ నాయక్, చక్రి తదితరులు పాల్గొన్నారు